
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 47 | సోమవారం 16 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర




ఏపీలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'


పొట్టి శ్రీరాములు త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి

అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాధవ్

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం





అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు పొట్టి - మిగతా3లో




## త్వరలో బీసీల రక్షణ చట్టం

- మాట నిలబెట్టుకునేందుకు కూటమి సర్కార్ కసరత్తు
- బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు
- ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కసరత్తు
- ముసాయిదా రూకల్పనకు పలుమార్లు బీసీ మంత్రులు, అధికారుల భేటీ



## దేశంలో ముడి చమురు కొరత లేదు

- 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'
- పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి : కేంద్రం
- దేశంలో ముడి చమురు కొరతపై కీలక ప్రకటన చేసిన కేంద్ర సర్కార్
- భారత్‌లో తగినంత పరిమాణంలో ముడి చమురు

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం



- ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు
- ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి
- మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నాం
- రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు
- గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారు

అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ

విజయవాడలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి అని, మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు అందించామని చంద్రబాబు వివరించారు. ఎన్టీఆర్ భరోసా కింద 4.38 లక్షల మంది ముస్లింలకు ఏటా రూ.3,511 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, 4.5 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' అందిస్తున్నామని, 19,215 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కింద రూ.240 కోట్లు, దీపం పథకం ద్వారా 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. 33,275 మందికి - మిగతా3లో

## వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు

- భారత ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రకటన విడుదల చేయకపోవడంపై మండిపాటు



# రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర

-మొదటిపేజీ తరువాయి

శ్రీరాములు స్మృతివనం నిర్మాణ పనుల్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియడారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారి రాష్ట్రం కోసం పోరాడారన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో పోరాడారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భార్య, పిల్లలు చనిపోయిన తర్వాత బాధను దింగమింగి దేశం కోసం పోరాడారని ఉద్ఘాటించారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం 29 రోజుల నిరాహార దీక్ష చేశారని సీఎం తెలిపారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలన్నారు.

తెలుగు జాతి గతంలోనూ ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర రాజధాని కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్?గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించిందన్నారు. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులన్నవారు, అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోందన్నారు.

తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది, వివిధ సందర్భాల్లో కలిసి ఉందన్నారు. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే, ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర అని గుర్తు చేసుకున్నారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్రని కొనియాడారు.

అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్ : భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టిశ్రీరాములు అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఉనికి కోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రరాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి కారకులైన మహనీయుడిని స్మరించుకోవటం అందరి బాధ్యత అని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా 58 అడుగుల విగ్రహం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటం గొప్ప విశేషమన్నారు.

అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్?ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు పేరును స్మరించుకోవాలనే ఈ పేరు పెట్టామన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో 7వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరజీవి జలధార పేరుతోనే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పొట్టి శ్రీరాములు వారసులతో కూర్చుని కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజధాని నడిబొడ్డున 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన చంద్రబాబు, లోకేశ్?లకు పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు.

### పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్

మరణం లేని గొప్ప శక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ అని అన్నారు. తాను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే గౌరవం అందించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పొట్టిశ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేశామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చరిత్ర భావితరాలు గుర్తు పెట్టుకునేందుకే ఈ భారీ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి వివరించారు.

నిస్వార్థ పోరాటం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం అన్నట్లుగా నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాధించారని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచ చిత్ర పటాన్ని రూపొందించిన మర్కటర్ తరహాలో ఆంధ్ర రాష్ట్ర రూపానికి పొట్టిశ్రీరాములు కారకులయ్యారని తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ విడుదల చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్?లను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్?లు ఆవిష్కరించారు. అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు.

# త్వరలో బీసీల రక్షణ చట్టం




బీసీ రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. సంబంధిత ముసాయిదా రూకల్పనకు ఇప్పటికే పలుమార్లు బీసీ మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. చట్టంలో విధించబోయే శిక్షలు, న్యాయ రక్షణపై న్యాయనిపుణుల అభిప్రాయాలను ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంది. సాధ్యమైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చురుగ్గా ప్రక్రియను నిర్వహిస్తోంది.

### హామీ ఇచ్చిన యువగళం

రాష్ట్రంలో 138 వెనుకబడిన తరగతులకు చెందిన కులాలున్నాయి. అందులో కొంతమంది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనంతోపాటు అణచివేతకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బీసీల రక్షణ చట్టంపై ఎప్పటి నుంచో విస్తృతంగా చర్చ సాగుతోంది. బీసీలకు రక్షణ చట్టం తెచ్చేందుకు కృషి చేస్తామని ఎన్నికల ప్రణాళికలో లోకేశ్ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చింది.

### రక్షణ చట్టం-2026

ప్రభుత్వం ఏర్పడ్డాక పలు దఫాలుగా ఈ దిశగా చర్చలు సాగుతున్నాయి. తాజాగా విజయవాడలో మూడోసారి బీసీ మంత్రులు, అధికారులు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. బీసీ వ్యక్తులపై జరుగుతున్న అన్యాయాలను నిరోధించేందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రక్షణ చట్టం-2026ను ప్రభుత్వం తీసుకొస్తోంది.

### పూర్తి స్థాయిలో బిల్లు పర్యావేక్షణ

ముసాయిదా బిల్లులో ముందుగా నేరాల నిర్వచనం, ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, నేరాలకు విధించే శిక్షలు, బాధితులు, సాక్షుల రక్షణ, పునరావాస చర్యలను పొందుపర్చారు. బెదిరింపు, బహిష్కరణ, వివక్ష, బలవంతంగా గృహాన్ని ఖాళీ చేయించడం, ప్రజాస్థలాల్లో అడ్డుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలు నిరాకరించడం వంటి నేరాలకు ఎలాంటి శిక్షలు విధించాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నారు. బిల్లుకు తుదిరూపు ఇచ్చే ముందు అవసరమైన మార్పులు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని అంశాలనూ పరిశీలిస్తోంది. బీసీలో రక్షణ చట్టం గురించి ఏదైతే ముసాయిదా ఉందో దాన్ని 5 జోన్?ల వారీగా, జీసీ సంఘాలతోనూ, బీసీ ప్రజా ప్రతినిధులతోనూ చర్చించి, మరొకసారి ముఖ్యమంత్రికి తెలియజేస్తాం. చట్టం అమలులోకి రావాలి కాబట్టి, న్యాయ నిపుణుల సూచనలు ఇచ్చారు. దాని ప్రకారం అందరితోనూ చర్చించి అమలులోకి తీసుకువస్తాం. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలు పరుస్తాం

### మొదటి రాష్ట్రంగా చరిత్ర సృష్టిస్తుంది

ముందుగా బీసీలకు ఎలాంటి రక్షణ కావాలో కోరుతూ పలుమార్లు బీసీ సంఘాలతో అధికారులు సమావేశమయ్యారు. వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు తీసుకున్నారు. బీసీ చట్టం అమలైతే ఈ చట్టాన్ని తెచ్చిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించనుంది. బీసీలు సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు. ఎక్కడ కూడా వారికి అసమానతలు లేకుండా, ఆస్తులకు కానీ, ప్రాణాలకు కానీ, అక్రమ కేసుల విషయంలో కానీ, దూషణ కానీ, సాంకేతికంగా కానీ, వివిధ బహిష్కరణలు లేకుండా వారికి సంపూర్ణ రక్షణ కల్పించాలని తెలుగు దేశం పార్టీ ఉద్దేశం. ఈ రక్షణ చట్టం ద్వారా వారికి అన్నీ వారికి సంబంధించిన హక్కులు కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

### కూటమి ప్రభుత్వం ప్రయత్నం

బీసీ రక్షణ చట్టాన్ని సాధ్యమైనంత త్వరగా తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అన్నివర్గాల అభిప్రాయాలు తీసుకున్నాక బీసీ రక్షణ చట్టం రూపుదాల్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా చర్యలు ముమ్మరం చేస్తుందనే చెప్పవచ్చు. దీంతో బీసీ వర్గానికి చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన వర్సెస్ టీడీపీ

**కాకినాడ :** పిఠాపురం నియోజకవర్గ శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉంటారని, ఆయన చేస్తున్న అభివృద్ధే అందుకు నిదర్శనమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో ఇప్పటికే 60,000 మందితో జనసేన ఒక బలమైన కుటుంబంగా మారిందని, త్వరలోనే లక్ష సభ్యత్వాల మార్కును చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర స్థాయి నేత మాత్రమే కాదు, దేశ స్థాయి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కూడా పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడుతూ, ఎంపీ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాయి. ఉప్పాడ బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసిన అనంతరం, పిఠాపురం నుండి గొల్లప్రోలు వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్రోలులో అట్టహాసంగా జెండా ఆవిష్కరణ జరిగింది. రాజకీయ వేడుకలతో పాటు సేవా నిరతిని చాటుకుంటూ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ సహా భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.అయితే, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వ్యాఖ్యల వెనుక పిఠాపురం నియోజకవర్గంలో సాగుతున్న అంతర్గత రాజకీయ పోరు కారణమనే చర్చ నడుస్తోంది. ఇటీవల ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఫ్లెక్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంపై టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అధికారులపై, జనసేన నేతలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ప్రాధాన్యత లేని చోట టీడీపీ కార్యకర్తలకు స్థానం ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కూటమి నాయకులు రాష్ట్ర స్థాయిలో కలిసి ఉన్నప్పటికీ, పిఠాపురంలో మాత్రం టీడీపీ, జనసేన నేతల మధ్య 'కోల్డ్ వార్' నడుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వర్మ అసహనానికి కౌంటర్ గానే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ "శాశ్వత ఎమ్మెల్యే" వ్యాఖ్యలు చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పిఠాపురంలో శుక్రవారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. మున్సిపల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చాలా చిన్నదిగా ఉండటంపై మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రంగా మండిపడ్డారు. అధికారులే కూటమి పార్టీల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. ఇది కేవలం తనను మాత్రమే కాకుండా, మూడు పార్టీల నాయకులను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పిలిచి అవమానించడం తగదని సూచిస్తూ, అధికారుల తీరుకు నిరసనగా ఆయన సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు. వర్మకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు కూడా అధికారుల వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.పిఠాపురంలో వర్మ బలమైన నాయకుడు. గతంలో ఓసారి పార్టీ టికెట్ రాకపోతే ఆయన ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. పిఠాపురం నియోజకవర్గాన్ని బలమైన నియోజకవర్గంగా మార్చారు వర్మ. అయితే రాష్ట్ర స్థాయిలో పవన్ కళ్యాణ్ తో టిడిపికి పొత్తు అవసరం. గత అనుభవాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ కు ఒక నియోజకవర్గం అవసరం వచ్చింది. అంతకుముందు ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోవడంతో 2024లో జాగ్రత్త పడ్డారు. అలా పిఠాపురం పై దృష్టి పడడంతో వర్మను సైడ్ చేయాల్సి వచ్చింది. బలమైన నాయకుడు కావడంతో ఆయన సాయం తీసుకోవాలని భావించి ప్రాధాన్యమిచ్చారు వర్మకు.. అయితే బలమైన హామీతోనే అప్పట్లో వర్మ పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రచారం ఉంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. దీంతో రోజురోజుకు వర్మలో అసహనం పెరుగుతోంది. టిడిపి నాయకత్వం సైతం వర్మ విషయంలో నిస్సహాయతతో ఉంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పిఠాపురం నియోజకవర్గం లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. వర్మ కు ఎటువంటి నామినేటెడ్ పదవి దక్కలేదు. ఆపై పిఠాపురం నియోజకవర్గంలో అధికార పార్టీగా సరైన గౌరవం దక్కడం లేదు. ఈ తరుణంలో పిఠాపురంలో జనసేన వర్సెస్ టిడిపి అన్నట్టు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో పొత్తు ఉండడం.. పవన్ కీలకంగా ఉండడం.. ఆయనకు కాదని వర్మకు పదవి ఇచ్చే అవకాశం లేకపోవడంతో రోజురోజుకు పరిస్థితి శృతిమించుతోంది. అయితే పిఠాపురంలో తనకే కాదు చంద్రబాబుకు కూడా విలువ లేదని చెప్పేందుకే వర్మ అలా చేసి ఉంటారన్న టాక్ కూడా పొలిటికల్ వర్గాల్లో ఉంది. ఇప్పటికే పిఠాపురం అనేసరికి రకరకాల వివాదం నడుస్తూనే ఉంటుంది. ఒకానొక దశలో వర్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోతారని కూడా ప్రచారం నడిచింది. పార్టీ కోసం కష్టపడిన తాను ఎందుకు గుడ్ బై చెబుతానని వర్మ ప్రశ్నించారు కూడా. అయితే తన ఆవేదనంత పార్టీ కోసమే అన్నట్టు ఇప్పుడు వర్మ ప్రవర్తన ఉంది. దీనిపై టిడిపి నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు అందించామని చెప్పారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని రూ.5 వేలు, రూ.10 వేలకు పెంచి రూ.180 కోట్లు అందించామని, బకాయిలుగా ఉన్న రూ.45 కోట్లను కూడా విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించనున్నామని, వివాహ లైసెన్స్ గడువును 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచే 347 మంది హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు పూర్తిచేశామని గుర్తుచేశారు.

గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి, బోర్డుకు ఎన్నికలు నిర్వహించిందని, సుమారు 1500 వక్ఫ్ ఆస్తులపై సర్వే పూర్తి చేశామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, వాటి ఫలాలను ముస్లింల సంక్షేమానికే వినియోగిస్తామని భరోసా ఇచ్చారు. నూర్ బాషా ఫెడరేషన్‌ను దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్చి రూ.100 కోట్లు కేటాయించామన్నారు. మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.5,434 కోట్ల నుంచి ఈసారి రూ.6,090 కోట్లకు పెంచామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ.1 లక్ష ఇస్తే, తాము రూ.7 కోట్లు మంజూరు చేశామన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించామని, కడప, విజయవాడ నగరాల్లో హజ్ హౌస్‌ల నిర్మాణం త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## నేనెలాంటి తప్పూ చేయలేదు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. తనపై వచ్చే ఎలాంటి వదంతులు నమ్మవద్దని ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కోరారు. ఏలూరు ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని స్పష్టం చేశారు. పలు మీడియా ఛానళ్లు నారాధార కథనాలను ప్రచురిస్తున్నాయని ఎంపీ మహేశ్ అన్నారు. తనకు ఎటువంటి దురాలవాట్లు లేవని, ఏ తప్పు చేయలేదని వివరించారు. పోలీసు విచారణకు సహకరిస్తానని, పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు.

"నేను ఎక్కడా కూడా ఏ విధమైన తప్పు చేయలేదు. ఎప్పటి నుంచో తనను కలవాలనుకున్న వారి విజ్ఞప్తి మేరకు వారిని కలిసేందుకే తాను మొయినాబాద్ విందుకు వెళ్లాను. కానీ సామాజిక మాధ్యమాల్లో, మీడియా ఛానళ్లలో వచ్చే వదంతులను ఎవరూ నమ్మొద్దని ఈ సందర్భంగా అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఎటువంటి దురాలవాట్లు లేవు. ఏలూరు ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. పోలీసు విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను. పూర్తి వివరాలతో త్వరలో ప్రజల ముందుకు వస్తాను".

ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్: హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ముగ్గురు నిందితులైన పైలట్ రోహిత్‌రెడ్డి, రితేశ్? రెడ్డి, నమిత్ శర్మలకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్?ను విధించింది. దీని ప్రకారం ముగ్గురు నిందితులకు ఉప్పర్‌పల్లి జడ్జి రిమాండ్ విధించారు. అనంతరం ముగ్గురు నిందితులను చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆదివారం ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరైంది. అనంతరం మహేశ్?కు నోటీసులు ఇచ్చి పోలీసులు విడిచిపెట్టారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఆదివారం ఉదయం ఈగల్ బృందం ఎస్పీ గిరిధర్ వెల్లడించారు. అయితే ఇందులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌తోపాటు రితేశ్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డిలకు పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు.

అదే విధంగా శనివారం రాత్రి చేసిన ర్యాపిడ్ పరీక్షలో ఎంపీ పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చిందనీ, కానీ రక్త పరీక్షలో మాత్రం పాజిటివ్ వచ్చిందని ఎస్పీ గిరిధర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ క్రమంలో మహేశ్‌కుమార్‌కు స్టేషన్ బెయిల్ మంజూరు చేయడం గమనార్హం.

చంద్రబాబు ఆగ్రహం: ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్??పై వచ్చిన ఆరోపణలపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ పట్టుబడిన అంశంపై నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు. పుట్టా మహేశ్‌పై వచ్చిన ఆరోపణలను సీఎం సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఇప్పటికే ఆయన్ను అధిష్ఠానం ఆదేశించింది. ఈ ఘటనపై మహేశ్‌కు నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాసరావును చంద్రబాబు ఆదేశించారు. డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరున్నా ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు, నేతల బలహీనతలు, తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వొద్దని చెప్పారు.

షోకాజ్ నోటీసులు : ఎంపీ పుట్టా మహేశ్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మొయినాబాద్ డ్రగ్స్ ఘటనను పార్టీ సీరియస్‌గా తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై 5 రోజుల్లో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సమగ్ర నివేదిక వచ్చే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. మహేశ్ ఇచ్చే వివరణ ఆధారంగా అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు.

## రాష్ట్రంలో ఎల్పీజీ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

గ్యాస్ డెలివరీ సమయంలో సిలిండర్ల దుర్వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిలిండర్ సరఫరా సమయాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు.

అన్న క్యాంటీన్ల కిచెన్లకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలపగా.. ఆసుపత్రులు, పాఠశాలలు, దేవాలయాల్లో రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ వినియోగాన్ని తగ్గించే దిశగా హోటళ్ల అసోసియేషన్లతో సంప్రదింపులు జరపాలని సూచించారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్రం నుంచి అదనపు ఎల్పీజీ కేటాయింపులు జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ గ్యాస్, ఇండక్షన్ స్టవ్‌ల వాడకాన్ని ప్రోత్సహించే అంశాన్ని పరిశీలించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇకపై రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్‌లు, సరఫరాపై ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## జగన్ సొంత రాజకీయాలు...

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కోటరీని పక్కన పెట్టాలని ఆ పార్టీలో .. పై స్థాయి నేతల నుంచి కింది స్థాయి క్యాడర్ వరకూ కోరుకుంటున్నారు. జగన్ నేరుగా అందరితో టచ్ లో ఉండకపోవచ్చు కానీ అసలు మొత్తం ఆయన తరపున కోటరీలోకీలక వ్యక్తులుగా చెలామణి అవుతున్న నేతలే చక్కబెడుతున్నారు. జగన్ కు తెలుస్తుందో లేదో కూడా క్యాడర్ కు తెలియడం లేదు. అయితే రెండు రోజుల కిందట జరిగిన ఆవిర్భావ దినోత్సవం రోజున కొద్ది సేపే అయినా స్క్రిప్ట్ లేకుండా ప్రసంగించడం, ఆ కార్యక్రమంలో ఆయన పక్కన కోటరీ నేతలెవరూ లేకపోవడం పార్టీ క్యాడర్ లో ఆశలు నింపుతోంది. వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేదికగా జగన్ తీరులో కనిపిస్తున్న మార్పు ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ అయ్యింది. సాధారణంగా జగన్ అంటేనే చుట్టూ ఒక ప్రత్యేక కోటరీ ఉంటుంది. ఆ కోటరీని దాటుకుని సామాన్య కార్యకర్త వెళ్లడం అసాధ్యమనే ముద్ర పడిపోయింది. గత ఐదేళ్లుగా జగన్ తీసుకున్న అనేక నిర్ణయాల్లో ఆ ముగ్గురు నలుగురు కీలక నేతల పాత్రే ఎక్కువగా ఉందనే అసహనం పార్టీలో ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు జగన్ దృష్టికి వెళ్లకుండా ఈ కోటరీ అడ్డుపడుతోందని సీనియర్ నేతలు సైతం లోలోపల మదనపడుతున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఈ అసంతృప్తి మరింత పెరిగింది. కోటరీకి ఉన్న అతి సాన్నిహిత్యం వల్ల పార్టీ నేతల మధ్య దూరం పెరిగిందని క్యాడర్ గట్టిగా నమ్ముతోంది. ఇప్పుడు జగన్ ఈ వర్గాన్ని పక్కన పెడుతున్నట్లు కనిపిస్తుండటం కార్యకర్తలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. సాధారణంగా జగన్ ప్రసంగాలు పక్కాగా రాసి పెట్టుకున్న కాగితాల చుట్టూ సాగుతుంటాయి. కానీ ఆవిర్భావ దినోత్సవం నాడు ఆయన ఏ కాగితం చూడకుండా మనసులో ఉన్నది మాట్లాడారు. ఇది నాయకత్వ శైలిలో మార్పును సూచిస్తోంది. నేరుగా ప్రజలతో కార్యకర్తలతో కనెక్ట్ అవ్వాలంటే మధ్యలో సలహాదారులు ఉండకూడదని జగన్ గుర్తించినట్లు కనిపిస్తోంది. కోటరీ చెప్పే లెక్కల కంటే కార్యకర్తల ఆవేదన వింటేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆయన భావిస్తున్నట్లు

# పిటీషన్లపై ప్రత్యేక దృష్టి సారించిది నిర్ధేశిత సమయంలో పరిష్కరం చూపండి

-- జిల్లా ఎస్పీ పి.జగదీష్

- 114 పిటీషన్లు స్వీకరణ

- పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ జగదీష్

- పిటీషనర్లు, వీరి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన సదుపాయం






**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 16 :** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వచ్చే పిటీషన్లను ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కారం చూపాలని ప్రజలకు న్యాయం చేసి పోలీసులు శాఖ ప్రతిష్టను పెంచాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు సూచించారు

అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (గ్రా+సా) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్,అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలు ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు పేరు వినిపిస్తుంది

- అమరజీవి జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 16:** అమరావతిలో ఏర్పాటు చేసిన 58అడుగుల పొట్టి శ్రీరాములు కాంశ్య విగ్రహం.. నిలువెత్తు త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించిన పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలంతా ఒక్కటిగా, ఒక రాష్ట్రంగా ఉండాలని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో నడుస్తూ.. 58రోజుల పాటు నిరవధిక నిరాహార దీక్షలు చేసి రాష్ట్రాన్ని తెచ్చిపెట్టారన్నారు. ఆయన త్యాగం ఎప్పటికీ గుర్తుండిపోయేలా రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల కాంశ్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించరించడం గొప్ప విషయమన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్గా నామకరణం చేశారన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం గురించి ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. గాంధీజీ, పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో ఆర్యవైశ్యులు అనేక సామాజిక ఉద్యమాల్లో భాగస్వాములయ్యారన్నారు. అందుకే ఆర్యవైశ్యులకు సమాజంలో ఎప్పటికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

**అభివృద్ధి పనుల ప్రణాళికలు సిద్ధం చేయండి**

రామగిరి మండలాధికారులతో ఎమ్మెల్యే పరిటాల సునీత సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న పనుల గురించి చర్చించారు. ప్రస్తుతం ఉపాధి హామీతో పాటు ఇతర నిధుల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఇంకా చేపట్టాల్సిన పనుల గురించి చర్చించి.. వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత 20నెలల్లో మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టిన విషయం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. మరో ఏడాదిలో మండలంలో ఏ గ్రామంలో కూడా రోడ్లు, ఇతర సమస్యలు లేకుండా చేస్తామన్నారు...

# భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

- అమరజీవి జయంతి సందర్భంగా మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి

- టవర్ క్లాక్ వద్ద పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించిన మంత్రి, సత్య కుమార్ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 16:** ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువారు ఈరోజు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారంటే... దానికి మొదట బీజం వేసింది ఆనాడు పొట్టి శ్రీరాములు అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఉండాలని మొట్టమొదట పోరాడింది పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన పోరాటం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని ఆ తర్వాత మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ సహా అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని.. వారి ఆస్తిత్వాన్ని కాపాడుకునే దిశగా వారు పోరాటం చేశారన్నారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందంటే అది ఆ రోజు పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన వలనేనన్నారు. ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా.. ఆర్థికంగా రాణిస్తూ చాలా లో ప్రొఫైల్ మెయింటైన్ చేస్తున్నారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో వారు బలమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక రాష్ట్రం ఉండాలని పొట్టి శ్రీరాములు 58రోజుల పాటు ప్రాణాన్ని పణంగా పెట్టి.. రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆ మహానీయుని త్యాగం గుర్తుండేలా ఈ ప్రభుత్వం చొరవ తీసుకుందని.. ఇందులో ఆర్యవైశ్య సంఘాన్ని కూడా భాగస్వామ్యం చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ఆయన దళితుల గౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారని గుర్తు చేశారు. దేవాలయ ప్రవేశ హక్కు కోసం చేసిన ఉద్యమం ప్రత్యేకంగా నిలిచిందని.. ఆయన పోరాటం సమాజంలోని ప్రతి వర్గం కోసం అన్న విషయం ఆరోజే అర్థమైందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు..

## ధర్మవరంలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి సందర్భంగా ధర్మవరం ఆవోప ఆర్యవైశ్య అఫీయల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు గారికి పూలహారం గావించి ఆయనకి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఇంచార్జ్ అన్న లక్ష్మీనారాయణ పట్టణ శాఖ అధ్యక్షులు సుజన్ గౌరవ అధ్యక్షులు శివ నగేష్ గుప్తా మరియు సీనియర్ పాత్రికేయులు శివ రామాంజనేయులు సత్రశాల రాజేష్ అకౌంటెంట్ ప్రసాద్ చౌటుపల్లి వేణుగోపాల్ సత్రశాల రవి కల్లుమడి సుకుమార్ దోర్నాల సాయి తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

## డి ఎస్ సి మెటీరియల్ అందజేసిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బండి వేణుగోపాల్



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 16:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనిత వాణి ఆధ్వర్యంలో అనంతపురం మాజీ ప్రిన్సిపాల్ డి. లక్ష్మి కాంత రెడ్డి సహకారం తో వివిధ ఉన్నత విద్య కు సంబంధించి స్టడీ మెటీరియల్ కళాశాల కమిటీ అధ్యక్షులు బండి వేణుగోపాల్ విద్యార్థిని లకు అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ప్రభాకర్, మల్లికార్జున, పెద్దన్న, మునుస్వామి నాయుడు, సునీత, చంద్రకళ, శాంతి, పద్మజ,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## కళాసేవలో నిస్వార్థత సమాజానికి అంకితభావం కలిగిన వ్యక్తి పాటిల్ రాజశేఖర్

- రిటైర్డ్ అయిన కమ్యునికేషన్ విభాగం ఎస్సై పాటిల్ రాజశేఖర్ కు ఎస్పీ చేతుల మీదుగా సన్మానం

- పోలీసుశాఖకు, సమాజానికి ఆయన చేసిన సేవలకు అధికారుల ప్రశంసలు



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 16:** అనంతపురం కమ్యూనికేషన్ ఎస్సై పాటిల్ రాజశేఖర్ ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక జ్ఞాపికలు, శాలువాలతో ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో సన్మానించారు. ఈ ఘన కార్యక్రమంలో కమ్యూనికేషన్ విభాగం ఇన్స్పెక్టర్ శ్రీమతి ఖాదర్ బి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. పాటిల్ రాజశేఖర్ ఒక విధంగా కళాకారుడు, మరోవైపు ప్రజల సేవలో ప్రతిష్టాత్మక స్వచ్ఛంద కార్యకర్త. ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించడం మాత్రమే కాదు, ఉరవకొండలో స్థాపించిన “అమ్మ తొలి దైవం” స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కూచిపూడి నాట్యం, సంగీత కళాకారులను పశ్చిమంగా తీర్చిదిద్దుతూ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ సుమారు రెండు దశాబ్దాల పాటు ప్రజల కోసం కళాసేవలో నిస్వార్థంగా సమర్పణ చూపారు. గౌరవ ఎస్పీ జగదీష్, “రాజశేఖర్ గారు మంచి గాయకుడు, సమర్థ స్వచ్ఛంద సేవకుడు, మరియు ప్రజలకి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి” అని ఎస్పీ జగదీష్ అభినందించారు.

## తెలుగుదేశం పార్టీలో యువతకు ప్రోత్సాహం ఉంటుంది

- కేయం బ్రదర్స్ కు హిత, ధైర్య వచనాలు తెలియజేసిన నారా లోకేష్



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 16 :** తెలుగుదేశం పార్టీలో యువకులకు ఎప్పుడు ప్రాధాన్యత ఉంటుంది అని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువకులకు ప్రత్యేక ప్రాధాన్తిస్తూ పార్టీని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మీరు మా కుటుంబ సభ్యులు... మాతోనే దశాబ్దాలుగా ప్రయాణం కొనసాగిస్తున్నారు... మీ కుటుంబాన్ని మేము మర్చిపోము... మా అండదండలు ఎప్పటికీ ఉంటాయి అంటూ కేయం బ్రదర్స్ అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లకు మంత్రి నారా లోకేష్ అభయ హస్తం అందించారు.... విజయవాడలోని ముఖ్యమంత్రి స్వగృహంలో మంత్రి నారా లోకేష్ తో అనంత మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షద్, అరాఫత్ లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు... ఈ సందర్భంగా నారా లోకేష్ తమను ఎంతో ఆప్యాయంగా పలకరించారని కేఎమ్ బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు.... యువతకు తెలుగుదేశం పార్టీలో ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని... మిమ్ములను ప్రోత్సహించే బాధ్యత నాదేనని నారా లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు... టిడిపి మైనార్టీల పక్షపాతి అని.. మైనార్టీ యువతను ప్రోత్సహించడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా యువ నాయకులకు నారా లోకేష్ హామీ ఇచ్చారు... దివంగత జఖీవుల్లా ప్రతి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఏ విధంగా కృషి చేశాడు అనే విషయం ఈ సందర్భంగా లోకేష్ గుర్తు చేసుకున్నారు... తమ నాయకుడు మంత్రి లోకేష్ తో దాదాపు 30 నిమిషాలు గడిపినందుకు కేయం బ్రదర్స్ ఆనందం వ్యక్తం చేశారు...

## అమరజీవి త్యాగం చిరస్మరణీయం: స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్



**రాప్తాడు, అంకుశం న్యూస్ మార్చి 16:** తెలుగు వారి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ కొనియాడారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ మాట్లాడుతూ.. 58 రోజుల పాటు సుదీర్ఘ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ధన్యజీవి శ్రీరాములు అని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేసిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన చూపిన త్యాగనిరతి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పిలుపునిచ్చారు. జై ఆంధ్ర.. జై తెలుగు తల్లి” నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మారుమోగింది. కార్యక్రమంలో తహశీల్దార్ పి.విజయకుమారి, ఏఓ భానురేఖ, డిప్యూటీ ఎంపీడీఓ అశోక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మానస నిత్య కళాకేంద్రం ప్రదర్శనలు.




**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 16:** పట్టణములోని శివానగర్లో గల టిటిడి కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు మానస ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. అనంతరం నాట్య ప్రదర్శన చూసినవారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇంత చిన్నటి వయసులోనే చదువుతోపాటు భారతీయ సంస్కృతిని అలవర్చుకొని ఇతరులకు నేర్పడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలుపుతూ మానసను అభినందించారు. అనంతరం మానసాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామసుబ్బయ్య, కమిషనర్ వెంకటరమణయ్య, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు





- : నగరంలోని జిల్లా పరిషత్ లోని డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, తదితరులు..
- : పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలి
- : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్
- : అమరజీవి ఆంధ్రకే కాదు దేశానికి ఒక స్ఫూర్తిప్రదాత..
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 16 :** అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోని డిపిఆర్సి భవనంలో సోమవారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, అనంతపురం మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ బల్లాపల్లవి, డిఆర్ఓ ఏ.మలోల, రాప్తాడు జడ్పిటిసి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

- ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యే, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, తదితరులు ఘన నివాళులు అర్పించారు.

- ఇందులో భాగంగా రాజధాని అమరావతిలో శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించగా, కార్యక్రమన్ని లైవ్ ద్వారా వర్చువల్ విధానంలో వీక్షించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని రూ.150 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు తలపెట్టగా, 6.80 ఎకరాల స్థలంలో మొదటి దశ పనులు పూర్తి అయ్యాయి. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం 6 నెలల్లోనే రికార్డు స్థాయిలో పనులు చేపట్టి 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. విగ్రహాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్న పేరు వినగానే తనకు మొదట గుర్తొచ్చే పేరు అమరజీవి పొట్టి శ్రీరాములు గారు అని, ఎందుకంటే, మన సోషల్ సైన్స్ టెక్స్ట్ బుక్స్‌లో 'రాష్ట్రాల పునర్విభజన ఎలా జరిగింది?' అనే పాఠంలో ఆయన గురించి ఉండేదని గుర్తుచేసుకున్నారు. పొట్టి శ్రీరాములు కేవలం ఆంధ్రకే కాదు, భారతదేశం మొత్తానికి ఒక స్ఫూర్తిప్రదాత అని, దేశం గర్వించదగ్గ వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. తాను నెల్లూరు జిల్లాలో కలెక్టర్ గా పనిచేయడం అదృష్టమని, ఆయన పేరు మీద ఉన్న జిల్లాలోనే కలెక్టర్ గా సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

- ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, అన్సెట్ మేనేజర్ ఎం.శ్రీనివాసులు, సూపరింటెండెంట్ అన్వర్ భాష, నాయకులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అంకుశం ప్రతినిధి తాడేపల్లి/అమరావతి మార్చి 16 : :** పట్టుదలకు, కార్యదక్షతకు మారుపేరు అమరజీవి పొట్టి శ్రీరాములని, ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతి ఉనికి అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాముల 125 జయంతి సందర్భంగా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విగ్రహానికి పూల మాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉమ్మడి మద్రాసులో తెలుగు వారికి ఎన్నో అవమానాలు జరిగేవని, వాటిని తాళలేక పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు 1952 అక్టోబర్ 19న మద్రాసులోని బులుసు సాంబమూర్తి ఇంట వద్ద ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారన్నారు. అదే పట్టుదలతో 58 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసిన 15 డిసెంబర్ 1952 రాత్రి చివరి శ్వాస విడిచిపెట్టారని అన్నారు.



ఆయన ప్రాణ త్యాగ ఫలితమే తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదలను మహాత్మ గాంధీ మెచ్చుకొనలేకుండా ఉండలేకపోయేవారన్నారు. పొట్టి శ్రీరాముల వంటి నాయకులు పది మంది ఉంటే భారతదేశానికి ఏడాదిలోనే స్వాతంత్ర్య తీసుకురావొచ్చిన అప్పట్లో మహాత్ముడు కొనియాడే వారన్నారు. మహాత్ముని వ్యాఖ్యల బట్టే అర్థమవుతోందని పొట్టి శ్రీరాములు ఎంతటి పట్టుదల కలిగిన వ్యక్తో అని అన్నారు. హరిజనోద్ధరణకు పొట్టి శ్రీరాములు విశేష కృషి చేశారన్నారు. దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కోసం కూడా పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ దీక్ష చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తెలుగు జాతి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాముల సేవలు భావితరాలకు తెలియాలన్న ఉద్దేశంతో ఆయన వర్ధంతిని ఆత్మార్పణ దినంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 15న రాష్ట్ర కార్యక్రమంగా, అధికారికంగా ఆత్మార్పణ దినం నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ, అమరావతిలో 6.80 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాముల స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆ వనంలో అమరజీవి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా మోమొరీయల్ ట్రస్ట్ 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పొట్టి శ్రీరాముల బాటలోనే నడుస్తూ...సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు జీవించే ఉంటారన్నారు. పొట్టి శ్రీరాముల పట్టుదల, అంకుఠిత దీక్ష నేటి యువతకు ఎంతో అవసరమని మంత్రి సవిత తెలిపారు.

# జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం వాయిదా

- వచ్చే వారం అనంతపురం ప్రెస్ క్లబ్
- కంటి ఆపరేషన్లు ఉచితం
- శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం
- అనంతపురం సత్య సాయి జిల్లా ల లోనిజర్నలిస్టులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోండి
- మచ్చా రామలింగారెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 16:** సత్య సాయి, అనంతపురం జిల్లాలోని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ కంటి ఆరోగ్యం కొరకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ గారి సౌజన్యము సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఈ నెల 17 వ తారీకున జరగాల్సిన కంటి ఉచిత వైద్య శిబిరం వచ్చేవారంకు వాయిదా వేయడం జరిగిందని కొంతమంది సీనియర్ జర్నలిస్టులు విజ్ఞప్తి మేరకు వాయిదా వేయడం జరిగిందిజర్నలిస్టు మిత్రులందరికీ గమనించగలరనిఅనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. వచ్చేవారం తేదీని మరలా ప్రకటించడం జరుగుతుందని అనంతపురం ప్రెస్ క్లబ్లో కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు కంటి పరీక్షలు చేసుకోవాలన్న వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చ తెలిపారువర్కింగ్ జర్నలిస్టుల తో పాటు వారి తల్లిదండ్రులు వారి పిల్లలు కూడా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. అవసరమైతే కంటి అద్దాలు కంటి ఆపరేషన్లు సైతం ఉచితంగా చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇటీవల కాలంలో జర్నలిస్టులు ఎక్కువగా కంప్యూటర్లు చూడడం వల్ల డెస్క్ జర్నలిస్టులు జర్నలిస్టులు అందరూ కంటి సమస్యలు బాధపడుతున్నారని వాటిని పరిష్కరించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చ వివరించారు. సత్య సాయి అనంతపురం జిల్లాలోని ఉమ్మడిఅనంతపురం జిల్లాలోని ధర్మవరం కదిరి పుట్టపర్తి పెనుకొండ మడకశిర రాప్తాడు సింగనమల కళ్యాణదుర్గం రాయదుర్గం తాడిపత్రి గుత్తి గుంతకల్ పామిడి అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ ఈ ఉచిత కంటి పరీక్షల్లో పాల్గొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు .ఉచిత కంటి పరీక్షలు చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఈనెల 9తొమ్మిదవ తారీకు లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. జిల్లాలోని రెండు జిల్లాల అనంత సత్యసాయి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు ఆసక్తి కలవారు ఈనెల21 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతో అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు
రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు

**రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్**

- మచ్చా రామలింగారెడ్డి
రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక
98491521497386958666
- షాకీర్ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
సెల్ ఫోన్ నెంబర్8074586699

విజయ రాజు కార్యదర్శి జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ కోడిమి జర్నలిస్ట్ కాలనీ అనంతపురం సెల్ నెంబర్ 9490062555

## పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో అందరూ నడవాలి..
## మంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 16:** పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారిని ఆదర్శంగా తీసుకోవాలని ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా కళాజ్యోతి సర్కిల్ వద్దగల వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు అకుంఠిత దీక్షతో 58 రోజులు కఠోర నిరాహార దీక్ష సాగించి తన ప్రాణాలను తృణప్రాయంగా తెదించి మనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప మహనీయుడు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి దేవాలయ కమిటీ, మహిళా మండలి, యువజన సంఘం, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## మన పల్లె-మన నీరు' పనుల కోసం కొత్త జేసీబీ ప్రారంభించిన జిల్లా ఎ.కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మార్చి 16:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి పట్టణంలో గల జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో జల సంరక్షణ మరియు భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన 'మన పల్లె-మన నీరు' పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం తరపున కొత్త జేసీబీ (జీజదీ) యంత్రాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆయన ఈ యంత్రాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే జిల్లాలోని చెరువులు, సప్లై ఛానళు ,, కాస్కేడ్ చెరువుల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలి. నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న కంప చెట్లను తొలగించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలి. పనుల్లో జాప్యం లేకుండా చూసేందుకే ప్రభుత్వ పరంగా కొత్త యంత్రాలను సమకూర్చుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డీఆర్వో విజయసారధి , డీటీవో కరుణ సాగర్ రెడ్డి, డ్వామా పీడీ విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ ఏడీ రాజశేఖర్ రెడ్డి, డి. ఈ. ఈ లు గంగాధర, గంగాద్రి, ఏఈఈ జమున బాయి తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 16 :** జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లాలో 143 పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్

- ధర్మవరం పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు: మంత్రి సత్యకుమార్ యాదవ్
- ధర్మవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి వివరణ



**అంకుశం న్యూస్ ధర్మవరం, మార్చి 16:** ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, భవిష్యత్ ప్రణాళికలపై కౌన్సిల్ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా ధర్మవరం ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సాగు మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రజలకు స్థిరమైన నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పలు కీలక ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ సిటీస్ మిషన్ మరియు అమృత్ మిషన్ పథకాల ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి సుమారు ?4,000 కోట్ల నిధులు కేటాయించబడినట్లు తెలిపారు. ఈ నిధులతో పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో గతంలో సరైన రహదారులు లేకపోవడం, విద్యుత్ స్తంభాల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉండేవని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొత్త రహదారులు నిర్మించడం, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులను మున్సిపల్ కౌన్సిల్ ద్వారా విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి సుమారు ?110 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టును చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో కొత్త ఇండోర్ సబ్-స్టేషన్ ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. దీని వల్ల వోల్టేజ్ సమస్యలు తగ్గి తాగునీటి సరఫరా వ్యవస్థ కూడా మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన సదస్సు. ఎక్సైజ్ సీఐ చంద్రమణి.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 16:** మాదకద్రవ్యాల వినియోగంపై పట్టణములోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఎక్సైజ్ మహిళా సీఐ చంద్రమణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సురేష్ బాబు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిమాణాలు, నష్టాలు గూర్చి వివరించారు. మాదక ద్రవ్యాలపై ఉండే చట్టాలు, రీహాబిలేషన్ల సెంటర్ అండ్ గూర్చి సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.